# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

- ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులా పురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 14 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 6

- ఆశీర్వదించిన సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు
- గెలుపు హారతులు అందించిన కాంగ్రెస్ అభ్యర్థులు
- శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది ఎమ్మెల్యే సూక్తి
- కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాలే గెలుపునకు పునాదులు
- మున్సిపాలిటీ 17 వార్డులు కాంగ్రెస్ కైవసం

# ఫలించిన ఎమ్మెల్యే.. మట్టా వ్యూహం



2 లో..



# పాలేరు గడ్డపై పొంగులేటి ప్రభంజనం

### - తిరుగులేని నాయకత్వం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాజకీయ యవనికపై తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు, రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మాట తప్పని, మడమ తిప్పని నైజంతో ఆయన సాధిస్తున్న విజయాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి.పాలేరు ప్రజల నీరాజనం... పాలేరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న పొంగులేటి,అడుగడుగునా విజయకేతనం ఎగురవేస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా ,ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయన ప్రత్యేకత. అందుకే పాలేరు గడ్డ ఆయనకు బ్రహ్మరథం పడుతోంది.సైన్యాన్ని గెలిపించే సేనాని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంటే కేవలం తాను గెలవడమే కాదు,తనను నమ్ముకున్న తన సైన్యాన్ని గెలిపించుకునే గొప్ప గుణం కలిగిన నాయకుడు.ప్రత్యర్థి ఎవరనేది ముఖ్యం కాదు ధర్మం వైపు నిలబడి గెలవడమే ముఖ్యం" అనే నినాదంతో ఆయన ముందుకు సాగుతున్నారు.ప్రజానాయకుడు సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేసే వ్యక్తిత్వం.మాట తప్పని తత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ఆయనకు ఆయనే సాటి.ప్రత్యర్థి గుండెల్లో నిదుర లేకుండా

మిగతా 2 లో...

# అటవీ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ



**సత్తుపల్లి ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి )** తెలంగాణరాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ శుక్రవారం సత్తుపల్లి అటవీ రేంజ్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. భద్రాద్రి సర్కిల్ సీసీఎఫ్ డా. భీమా నాయక్ ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, మరియు సత్తుపల్లి ఎఫ్ డీఓ మంజుల మేడం గారితో కలిసి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.మౌలిక సదుపాయాల కల్పన వీఐపీ రూమ్, సత్తుపల్లి టింబర్ డిపోలో అధికారిక సమావేశాల నిర్వహణ కోసం నూతనంగా నిర్మించిన వీఐపీ గదిని పీసీసీఎఫ్ ప్రారంభించారు. వాచ్ టవర్ అడవుల రక్షణ, అగ్నిప్రమాదాల నివారణే ధ్యేయంగా చంద్రయ్యపాలెం బీట్ పరిధిలో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో...

# భట్టి విక్రమార్క అభివృద్ధికి పట్టం కట్టిన మధిర ప్రజలు

- విలేకరుల సమావేశంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామ నాథం.



**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపాలిటీ ప్రజలు భట్టి అభివృద్ధికి పట్టం కట్టారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని మధిర మున్సిపాలిటీలో సుమారు 1000 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తయారు చేస్తున్న సందర్భంగా జరిగిన మధిర మున్సిపల్ ఎన్నికల్లో

మిగతా 2 లో...

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

(మొదటి పేజీ తరువాయి...)

చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ

(మొదటి పేజీ తరువాయి...)

వాచ్ టవర్ ను ప్రారంభించి, అక్కడి నుంచి అటవీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు.సామాజిక బాధ్యత ,విద్యాభివృద్ధి చంద్రయ్యపాలెం మండల ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అటవీ శాఖ నిధులతో పాఠశాలకు వేయించిన సుందరమైన రంగులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన డాక్టర్ సువర్ణమ,డా. భీమా నాయక్ ,వారికి ఉచితంగా నోట్ బుక్స్, పెన్లు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. అడవుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం గిరిజన సంక్షేమం ఆరోగ్యం, ఉపాధి, కంటైనర్ ఆసుపత్రి చంద్రయ్యపాలెం వన సంరక్షణ సమితి వి ఎస్ ఎస్ కోసం సభ్యుల ఆరోగ్య అవసరాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఉపాధి వనరులు సభ్యుల ఆర్థిక పరిపుష్టి కోసం అటవీ శాఖ అందించిన వాహనాలను పరిశీలించారు. అదనపు ఆదాయం కోసం అందజేసిన లీఫ్ ప్లేట్స్ (విస్తరాకుల) మిషన్లు, కాటన్ విక్స్ (వత్తుల) తయారీ యూనిట్లు, మరియు తేనెటీగ పెట్టెల పనితీరుపై సభ్యులతో చర్చించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అడవుల పరిరక్షణలో స్థానిక వన సంరక్షణ సమితి సభ్యుల పాత్ర వెలకట్టలేనిది. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అడవుల రక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది.డాక్టర్ సువర్ణ అన్నారు. భద్రాద్రి సర్కిల్ పరిధిలో అటవీ రక్షణతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించడం మా ప్రధాన లక్ష్యం. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.డా. భీమా నాయక్, సీసీఎఫ్, భద్రాద్రి సర్కిల్.కొత్త ఇళ్ల నిర్మాణం, పాత ఇళ్ల మరమ్మతులు, మరియు అటవీ ప్రాంత పిల్లల ఉన్నత చదువులకు సహాయం అందించడం ద్వారా అటవీ శాఖ ప్రజలకు మరింత చేరువవుతోంది. సిద్ధార్థ విక్రమ్ సింగ్, డీఎఫ్ ఓ,ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రేంజర్ మరియు అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క అభివృద్ధికి పట్టం కట్టిన మధిర ప్రజలు

(మొదటి పేజీ తరువాయి...)

22 వార్డులలో 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం అమెరికా బిల్డింగ్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ మధిర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారని ఈ విజయం బట్టి విక్రమార్క విజయం అని వారు కొనియాడారు. మధిర పై డిప్యూటీ సీఎంకు ఉన్న ప్రేమ అభిమానాలకు వారి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మధిర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలిపి 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం దగ్గర నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యూహాత్మకంగా అడుగుల వేస్తూ ప్రత్యర్థి పార్టీలకు అందనంతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని వారు తెలిపారు. బట్టి అంటేనే అభివృద్ధిని అభివృద్ధిని మధుర ప్రజలు కోరుకున్నారని వారు తెలిపారు. నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి చెరవేగంగా జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు వారి విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



- ఆశీర్వదించిన సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు
- గెలుపు హారతులు అందించిన కాంగ్రెస్ అభ్యర్థులు
- శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది ఎమ్మెల్యే సూక్తి
- కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాలే గెలుపునకు పునాదులు
- మున్సిపాలిటీ 17 వార్డులు కాంగ్రెస్ కైవసం

# ఫలించిన ఎమ్మెల్యే.. మట్టా వ్యూహం





**సత్తుపల్లి ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి) :** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత అభ్యర్థుల సెలక్షన్లో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభ్యర్థులను నచ్చజెప్పటంలో ఎంతో ఓపికతో నచ్చజెప్పి, ప్రత్యర్థి కి సరిపోయే అభ్యర్థులను సెలెక్ట్ చేయడంలో గెలుపు దిశలో వారు ఉండేలా పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసుకుని, అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు అందించి, నామినేషన్ దాఖలు చేసినారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి రాత్రింబవళ్లు నిద్రలేక, ఎక్కడ ఏమి ఇబ్బంది ఉండకూడదని,కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే గెలవాలని వారి తపనకు ఈనెల 11న ఎలక్షన్ జరగగా, 13 వ తేదీన మున్సిపల్ ఎలక్షన్ కౌంటింగ్ ప్రారంభం అవటంతో 17వార్డులు కాంగ్రెస్ హస్తం కైవసం చేసుకుంది. మిగిలిన 6 వార్డులు బిఆర్ ఎస్ పార్టీ చేజిక్కించుకుంది. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మాట్లాడుతూ శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది అనే సూక్తి తోటే ప్రచారాన్ని కొనసాగించామని, ప్రతి ఒక్కరికి,ఓటరును కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు విషయంలో అందరికీ తెలియజేస్తూ, ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించామని భవిష్యత్తులో సత్తుపల్లి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే గెలవాలని కంకణంతో,విపరీతమైన ప్రచారం కొనసాగించారు. తన,మన అనేది లేకుండా అందరితో కలిసి ప్రతి ఒక్కరు అభివృద్ధిలో ఉండే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని,ప్రతి ఓటర్లు కలిసి వారి సమస్యను తెలుసుకొని,వారితో మమైకంగా కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థులని పరీక్షిస్తూ, ఓటర్లకు ధైర్యం అందిస్తూ, నిద్రాహారాలు లేకుండా శ్రమించినందుకు శుక్రవారం ఫలితాలలో మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రణాళికను సిద్ధం చేశామని, ఈ విధంగా మున్సిపాలిటీ కాం గ్రెస్ హస్తగతం కావటం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలేనని అన్నారు. కాం గ్రెస్ పార్టీ నమ్ముకొని ఇంతమందిని గెలిపించినందుకు,ప్రతి ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏది ఏమైనా శ్రమకి తగ్గ ఫలితం రావడం, రోడ్ షోలు, ప్రచారం, ప్రతి ఒక్కరిని సమన్వయం చేసి మాట్లాడటం, ఎక్కడ ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండటం ఇలాంటి విజయం వరించినందుకు సత్తుపల్లి ప్రజలందరికీ హృదయపూర్వక అభినంద నలు తెలియజేశారు. మమ్ముల ను నమ్మి అభ్యర్థులను గెలిపించినందుకు భవిష్యత్తులో పూర్తి అభివృద్ధి చేస్తామని అభయమిచ్చారు.

## పాలేరు గడ్డపై పొంగులేటి ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి...)

పొంగులేటి వ్యూహాలు ప్రత్యర్థులకు సవాల్ గా మారుతున్నాయి. ఆయన వెళ్లే ప్రతి అడుగు విజయం దిశగానే సాగుతోంది. పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ,సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరువ చేస్తూ,అప్రతిహత విజయాలతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దూసుకుపోతున్నారు. ఆయన నాయకత్వం పాలేరు ప్రజలకు ఒక భరోసాగా మారింది.గెలుపే లక్ష్యం – సేవయే మార్గం అన్నట్లుగా సాగుతున్న పొంగులేటి రాజకీయ ప్రస్థానం రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లను అధిగమిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జోరు డీసీసీ కార్యాలయంలో సంబరాలు

- ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్, మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు.గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి,బచ్చలకూరి నాగరాజు,వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభా రెడ్డి,చంద్రిక,లక్ష్మి,మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశం



**కారేపల్లి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసిన పప్పుల శ్రీను,జ్యోతి దంపతులు, తమకు ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామములో ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు నిర్మించుకున్న పప్పుల శ్రీను జ్యోతి దంపతులు శుక్రవారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలమైన మాకు ఇల్లు మంజూరు చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ కి, గ్రామ పెద్దలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ,ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీక కూడా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోంది. నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతున్నాయి అని తెలిపారు.పేదల చిరకాల కోరిక నెరవేర్చడంలో ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించడం ఎంతో ఆనందకరమని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలో సింగరేణి మండలం ఎంతో అభివృద్ధి కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్, రిపోర్టర్ కందుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబవుతున్న కోటి లింగేశ్వర స్వామి ఆలయం





**కారేపల్లి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో గల కోటిలింగాల పుణ్యక్షేత్రంలో ఈ ఆదివారం 15 తారీఖున శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కళ్యాణము నిర్వహించబడును, ఆ రోజు నుంచి మూడు రోజులపాటు జాతర నిర్వహించబడని ఆలయ పూజా రి ఆలేం వెంకటేశ్వర్లు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోటిలింగేశ్వర స్వామి కళ్యాణము నకు భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామివారిని ద ర్శించుకుని వారి ముక్కులు తీసుకుంటారు. అనంతరం మూడు రోజుల పాటు జాతర నిర్వహించబడని ఈ జాతరలో ఎంతోమంది భక్తులు హాజరై స్వామివారికి ముక్కులు చెల్లించి జాతర కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలుగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాము. పోలీస్ వారు బందోబస్తు నిర్వహిస్తున్నారు. నిరంతరం విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు నీటి ఎద్దడి లేకుండా నీటి సౌకర్యం కల్పిస్తున్నాము. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# కళ్యాణానికి ముస్తాబవుతున్న గేట్ కారేపల్లి శివాలయం



**కారేపల్లి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర దేవాలయం ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం నిమిత్తం దేవాలయమును ముస్తాబు చేసినట్టు దేవాదాయ శాఖ ఈవో కే వేణుగోపాలచార్యులు, ఆలయ ధర్మకర్త పరసపట్టాభిరామారావులు శుక్రవారం తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ శనివారం రోజు గేటు కారేపల్లి గ్రామ ముత్యాలమ్మ, బొడ్రాయి, ఆంజనేయ స్వామి వాళ్లకు అభిషేకం, వస్త్రధారణ, వివిధ కార్యక్రమాలు, తోరణాలు కట్టుట స్వామివారి ఉత్సవ విగ్రహాలకు మంగళ స్నానాధికాలు నిర్వహించబడును. 15 తారీకు ఆదివారం రోజున శివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం రుద్రాభిషేకములు, గోత్ర నామములు, అర్చనలు, సాయంత్రం స్వామివార్లను పల్లకి సేవలో గ్రామం నుండి దేవాలయమునకు తీసుకువెళ్లటం నిర్వహించబడును. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడనని వారు పేర్కొన్నారు. కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమం ఉంటుంది. భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మైళలు తీర్చుటకు ప్రత్యేక పూజారిని ఏర్పాటు చేసినాము. ఎవరైనా మైళలు తీర్చుకునేవారు ఉంటే ఆలయం దగ్గరకు వచ్చి పూజారిని కలిసి వివరాలు తెలుసుకోగలరని వారు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ క్రతువు మొత్తం ఆలయ పూజారి వలివేటి సురేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడనని వారు పేర్కొన్నారు.

# విశ్వనాథపల్లిలో పశువైద్య శిబిరం

- పశువులకు రోగాలు రాకుండా రైతులు జాగ్రత్త పడాలి
- విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు, పశువైద్యాధికారి ఇందిర



**కారేపల్లి, ఫిబ్రవరి13, ప్రజా జ్యోతి :** రోజురోజుకు అంతరించిపోతున్న పశు సంపదను కాపాడాల్సిన బాధ్యత రైతులపై ఉందని అలాగే ఉన్న పశువులకు రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు, మండల పశువైద్యాధికారి ఇందిర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజుతో కలిసి ఆమె మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న పశుసంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.పశువులకు సీజనల్గా ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు.అలాగే పశువులకు సూడి పరీక్షలు నిర్వహించి నట్టల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు రేగళ్ల మంగయ్య,సురభి శ్రీకాంత్, ఈ వెంకటేశ్వర్లు,రైతులు పాల్గొన్నారు.

# వైరా పురం అస్తగతం

- పోలింగ్ మొదటి నుండి హస్తం హవా నడిచింది

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** వైరా పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందింది మున్సిపాలిటీలో 20 వార్డులు ఉంటే 12 వార్డుల్ని అవలీలగా గెలుచుకొని ఒక ఇండిపెండెంట్ ని కూడా గెలిపించింది.మొదటి నుండి కాంగ్రెస్ ప్రచారంలో జోరు సాగించింది. వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఎన్నికలు అయిపోయే వరకు వైరాలో నిద్ర చేస్తూ జోరుగా ప్రచారం జాగించారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రచారం మున్సిపాలిటీ పై ప్రభావం పడ్డది, స్థానికంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నుతి సత్యనారాయణ, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యం, మాజీ మార్క్ ఫెయిడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, లాంటి ఉద్దండులు ప్రచారం చేయడంతో వైరా కాంగ్రెస్ మున్సిపాలిటీ అస్తగతమైనది.

బిఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుని ముందుకు సాగినప్పటికీ ఫలితాలు ఆశించిన విధంగా రాలేదు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇన్చార్జిగా ఉన్న వైరా మున్సిపాలిటీ మీద ప్రత్యేక దృష్టి పెట్టి కేటీఆర్ సూచనలతోని మున్సిపాలిటీలో అభ్యర్థులను నియమించినప్పటికీ, ఐదు కే పరిమితం కావటం విశేషం. ఒక దశలో వైరా మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవాసం చేసుకుంటుందని మొదట్లో భారీగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కాంగ్రెస్ యువహాత్మకంగా ఎత్తుగడలేసి గ్రూప్ తగాదాలను ఒక్కటిగా చేసి కాంగ్రెస్ అంతా ఒకే కుటుంబం అనే విధంగా హస్తం ఎజెండాగా ప్రజల్లోకి తీసుకెళ్లి ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ని విజయ పదంలోకి నడిపించారు. కాంగ్రెస్ లో ఎన్ని గ్రూపులున్నా ఐక్యంగా పనిచేయడం అనేది గొప్ప విషయం

# ఎదలాపురం మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గం ఎదలాపురం మున్సిపాలిటీలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.మొత్తం 32 వార్డులకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా 24 స్థానాలను కైవసం చేసుకుని మున్సిపల్ పీఠాన్ని అధిష్టించింది. మిత్రపక్షాలైన సిపిఐ, సిపిఎంలతో కలిసి ఈ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది.పార్టీల వారీగా గెలుపొందిన స్థానాల పట్టిక కాంగ్రెస్ 24 సిపిఐ మూడు సిపిఎం రెండు బిఆర్ఎస్ రెండు ఇండిపెండెంట్ ఒకటి

## ఆరో వార్డు నాడి శతస్కోప్ కే..

- **చైర్మన్ రేసులో డాక్టర్ చంద్రకళ.!**



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధి లోని ఆరో వార్డులో పోటీ చేసిన డాక్టర్ చంద్ర కళ భారీ మెజారిటీతోని విజయం సాధించా రు. ఆమె గెలుపుతో ఆరో వార్డు ప్రజలు అంబరాని టిన సంబరాలతో విజ యోత్సవాలు జరుపుకు న్నారు. ఆమె మున్సిపల్ చైర్మన్ అయితే పట్టణం కుంద్రీకర ణ అవుతుందని ప్రజల్లో జేజేలుగా నినాదాలు ఇచ్చారు. డాక్టర్ మురళీకృష్ణ భ ట్టి అనుచరుడు కావడంతో, ఆయనకి చైర్పర్సన్ అవకాశం వస్తుందని వినికిడి.

## కట్ల సంతోష్ గెలుపుతో ప్రజల్లో కట్టలు తెంచుకున్న సంతోషం



**ఖమ్మం వైరా, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కాం గ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కట్ల సంతోష్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆయన గెలుపుని తెలుసుకున్న అవార్డు ప్రజలు కట్టలు తెం చుకున్న అభిమా నంతోనే ఆయనకు స్వాగ తం పలికారు సంతోష్ ని వైస్ చైర్మన్ గా చే యాలని కాంగ్రెస్ భావిస్తున్నట్టు తెలిసింది.

## సైదులు ఎన్నికల్లో నిలబడితే గెలుపు ఖాయం



**ఖమ్మం వైరా ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పనితి సైదులు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆయన ఆయ న సతీమణి గత ఎన్నికల్లో జనరల్ లో విజ యం సాధించారు. ఇప్పుడు రిజర్వేషన్ కావ డంతో స్వయంగా సైదులు బరిలో దిగారు. అందరితో కలుపుగోలుగా ఉండే సైదులు గెలుపు సమావేశమైంది.

## ఓడి గెలిచిన కోటయ్య



**ఖమ్మం వైరా ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో చిలకా కోటయ్య గెలుపొందారు. ఆయన గత 2020 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్ప టికీ, నిరాశ చెందకుండా, మళ్లీ ఉత్సాహంతో పోటీ చేసి విజయం సాధించారు. ఓడి గెలిచిన అభ్యర్థిగా ప్రజలు చెప్పుకుంటున్నారు.

## ఘన విజయం సాధించిన యరమదాసు చారులతకి శుభాకాంక్షలు





**మధిర ప్రజా జ్యోతి:** మధిర మున్సిపాలి టీలో శుక్రవారం విడుదలైన ఫలితాల9 వార్డు నుండి ఘన విజయం సాధించిన మధిర మండల విద్యాశాఖా ధికారి వై ప్రభాకర్ సతీమణి చారులత కుపి ఆర్ టి యు మధిర మండలశాఖ ఆధ్వర్యం లోశుభాకాంక్షలుతెలియజేసిట్లు మం డల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలు కూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధా కర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్ మాజీ రాష్ట్ర బాధ్యులు లంకెల మోహన్ రెడ్డి,పుట్లూరి వెంకటేశ్వర రెడ్డి కోట జయరాజురాష్ట్రబాధ్యులు తూమటి కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు అయిలూరి వెంకట్రామి రెడ్డి బూసా కోటేశ్వరరావు కొలగాని ప్రసాదరావు పురం సంగారావు నాయకులు యండి జమీర్, ఎల్ అప్పారావు, తెల్ల మేకల శ్రీనివాసరావు, యం బాబు రాజా,, డి శ్యామలరావు, టి అజయ్ కుమార్, యం నాగేశ్వరరావు, పిడిపి జ్యోతి, కె లక్ష్మి రాజ్యం, ఎస్ డి గుల్జార్, జి.సునీత తదితరులు హాజరయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు

- **రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజ ల అపూర్వ మద్దతు లభించింది అనడానికి నిదర్శనం అని పేర్కొ న్నా రు.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు,చేపడుతున్న అభివృద్ధికి ప్రజలు అండగా నిలిచార న్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని,ప్రజా పాలనకు అ ఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. మొ న్నటి సర్పంచ్ ఎన్నికల్లో,నేటి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లోనూ అఖం డ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ విజ యం కోసం రాత్రి,పగలు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

## అభివృద్ధికి పట్టం కట్టిన మధిర ప్రజానీకం

- **ఎర్రుపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో 22 స్థానాలు గాను 21 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ కౌన్సిలర్లకు ఎరుపాలెం మండలం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అభివృద్ధికి ప్రజానీకం పట్టం కట్టారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎర్రుపాలెం సర్పంచ్ నన్ను అశ్విని మాట్లాడుతూ "మధిర గడ్డ, భట్టి విక్రమార్క అడ్డా" అని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించి మధిర పట్టణ అభివృద్ధికి మరో అడుగు ముందుకేసారని ఆమె అన్నారు మధిర మున్సిపాలిటీ ఎన్నికలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ శబాష్ఎన్ వి సార్ దేవరకొండ ఏడుకొండలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## షేక్ రషిదున్ కి శుభాకాంక్షలు తెలియ జేసిన ముస్లిం ఐక్య సంఘం నేతలు మౌలానా షేక్ ముజాహిద్-షేక్ హుస్సేన్



**మధిర ప్రజా జ్యోతి:** మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కుటమి 21స్థానాల్లో విజయం సాధించి అజేయ శక్తిగా నిలిచిందని,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతుగా నిలిచారని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీ 22 వార్డులకు వెలువడిన ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ ముస్లిం సంఘం ఐక్య సంఘం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు అభ్యర్థి షేక్ రషిదున్ 239 ఓట్ల మెజార్టీతో విజయం సాధించటంతో ఆమెకి ఐక్య సంఘం శుభాకాంక్షలు తెలిపింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థులు నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని అన్నారు.అనంతరం 13వ వార్డులో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ రషిదును మాట్లాడుతూ, తనకు ఓట్లు వేసి ఇంతటి ఘన విజయాన్ని అందించిన 13వ వార్డు ప్రజలకి,కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి,తనకి మద్దతు ప్రకటించిన తెలుగుదేశం, ముస్లిం ఐక్య సంఘంనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్, షేక్ హైదర్, షేక్ రబ్బాని షేక్ గాలిబ్, దుంప వెంకటేశ్వర రెడ్డి పాటిబండ్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యానికి మరొక పేరు అయిన మడుపల్లి ఓటర్లకు కృతజ్ఞతలు

- **భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి**



**మధిర ప్రజా జ్యోతి :**మా విజ్ఞప్తి మేరకు స్పందించిన విజ్ఞతగల మడుపల్లి ఓటర్లు 5 6 7 వార్డులలో భట్టి విక్రమార్క చేయబోయే మడుపల్లి అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకం ఉంచి మడుపల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడు వార్డుల లోనూ దాదాపు 1300 ఓట్లపైగా మెజారిటీతో మడుపల్లి గ్రామ ప్రజలందరూ ఒక తాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని భట్టి విక్రమార్క మధిర పట్టణం తో పాటు విలీన గ్రామమైన మడుపల్లి గ్రామాన్ని కూడా ఒక సుందర పట్టణమగా తీర్చిదిద్దుతారనడంలో ఏమాత్రం సందేహం లేదని మేము ఎన్నికలకు ముందు మూడు వార్డుల తరఫున ఒక కర పత్రం ముద్రించి మిమ్ములను అభ్యర్థించాం. మల్లు భట్టి విక్రమార్క తరపున మా యొక్క విజ్ఞప్తిని మన్నించి మా మీద నమ్మకం ఉంచి ఐదవ వార్డు నుండి పిల్లి సునీత ను 428 ఓట్ల మెజారిటీతోను, ఆరో వార్డు నుండి లక్ష్మీ తులసి 599 ఓట్ల అత్యధిక మెజారిటీతోను, ఏడో వార్డు నుండి శీలం నర్సిరెడ్డి ని 235 ఓట్ల మెజారిటీతోను గెలిపించి మడుపల్లి అభివృద్ధికి బాటలు వేసిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూన్నాము. వెంకటరెడ్డి అన్నారు .అదేవిధంగా ఇంతటి ఘనవిజయానికి కారకులైన మాజీ సర్పంచి శీలం వెంకట్ రెడ్డి రిటైర్డ్ ఎండీఓ మురహరి వార్డు అధ్యక్షులు, పేజ్, లీడర్లు, చింతకాని మండలం నుంచి విచ్చేసి నటువంటి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు మడుపల్లిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం మా వార్తలు ఎప్పటికప్పుడు ప్రచురించిన జర్నలిస్టులకు ప్రత్యేక అభినందనలు . ఒక ప్రకటనలోఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ దే హవా

- **సామినేని సుజాత గెలుపు 4 వార్డు ప్రజల గెలుపు**
- **కాంగ్రెస్ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు**



**మధిర ప్రజా జ్యోతి:** ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ దే హవా అని, ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా,ఎత్తుగడలు వేసినా. నోర్లు పారేసుకున్నా కాంగ్రెస్ గెలుపును నిలువరించడం ఎవరి తరం కాదని,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధికే ప్రజల పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ మధిర మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు అన్నారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీకి వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్,టిడిపి కుటమి అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు.4వ వార్డు ఇల్లందులపాడు విజేత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని సుజాత 394 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్, టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా,సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ,ఇంతటి ఘన విజయం అందించిన 4వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కారు జోరుకు బ్రేక్ వేసిన హస్తం

























- **సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ హవా**
- **కాంగ్రెస్ 17 ..బి ఆర్ ఎస్ 06 కైవసం**

**సత్తుపల్లి ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి) :** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థులలో విపరీతమైన టెన్షన్ రావటంతో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రారంభం అవటంతో,కాంగ్రెస్ పార్టీ హస్తం హవాను చాటుకుంది. కారును ఏమాత్రం స్పీడ్ పోనీయకుండా హస్తం అడ్డుకుంది. 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మట్టా ప్రసాద్ తన ప్రత్యర్థి బి ఆర్ ఎస్ అభ్యర్థి మారుతి సూరిబాబు పై 200 ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నాయుడు రాధిక ప్రత్యర్థి అభ్యర్థి అయిన వీరపనేని రాధిక బి.ఆర్.ఎస్104 ఓట్ల తో బి ఆర్ ఎస్ కైవసం,3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొంతు సుమలత తన ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు కూసంపూడి మాధురి262 ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మౌలాలి తన ప్రత్యర్థి టిఆర్ఎస్ నాయకులు షేక్ కరీముల్లా పై 53ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,5వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ హకీం భాష తన ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు కోనేటి అనురాధ పై 80ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోట సుజలా రాణి తమ ప్రత్యర్థి చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి 241 ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ నసీమా షరీఫ్ తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు రామిశెట్టి రాజేశ్వరి 27ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బండారు శరత్ చంద్ర తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు షేక్ చాంద్ పాషా 292ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జగన్నాథం శ్రీను తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు పూజల రవి 260 ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం,10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మట్టా దేవ జ్యోతి తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు ఏర్పుల ఆనందరావు 336ఓట్లు మెజారిటీ తో కాంగ్రెస్ కైవసం,11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్.కె నాగుల్ మీరా తమ ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు 85 ఓట్లతో టిఆర్ఎస్ మెజారిటీ, 12వ కాంగ్రెస్ అభ్యర్థి సింగ పామ్ నాగలక్ష్మి తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు జొన్నలగడ్డ లత 140 ఓట్లతో టిఆర్ఎస్ మెజారిటీ, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పు నాగమణి తమ ప్రత్యర్థి గుంజి పెద్దమంగ 277 ఓట్లతో కాంగ్రెస్ కైవసం, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పింగుల సామేలు తమ ప్రత్యర్థి కోసం పూడి మహేష్ 94 ఓట్ల మెజారిటీతో బి ఆర్ ఎస్ కైవసం ,15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దూదిపాల రాంబాబు తమ ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు అక్కిoతల చంటి 60 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు తమ ప్రత్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు అద్దంకి అనిల్ పై 07 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ కైవసం ,17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చావా స్వరూప రాణి తమ ప్రత్యర్థి అభ్యర్థి కొత్తూరు తులసి 120ఓట్లతో బి.ఆర్.ఎస్కైవసం, 18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పర్స మానస ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు తుతా లక్ష్మీ కుమారి 90 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ కైవసం, 19వ వార్డు కాంగ్రెస్ కర్నాటి విజయ్ కుమారి తమ ప్రత్యర్థి అభ్యర్థి బి సిపిఎం నాయకులు పాకలపాటి లక్ష్మి280 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ కమల్ పాషా ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు బెల్లంకొండ రాము 180 ఓట్ల మెజారిటీతో బి.ఆర్.ఎస్ కైవసం, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మందపాటి ప్రభాకర్ రెడ్డి తమ ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు మల్లూరి అంకమరాజు 55 ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎండి రెహానా బేగం తమ ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు మాటూరి భవాని 280 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ కైవసం, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి విరివాడ అపర్ణ తమ ప్రత్యర్థి అభ్యర్థి బి ఆర్ ఎస్ నాయకులు షేక్ సహారా బేగం 47 ఓట్లు అత్యధిక ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ కైవసం చేసుకున్నారు. ఈ విధంగా గెలుపొందిన అభ్యర్థులకు మున్సిపల్ కమిషనర్ నరసింహ చేతుల మీదుగా గెలుపు పత్రాలను అందజేశారు. అనంతరం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందర్నీ అభినందించారు.

